క్లుప్తంగా

నేడు మండలంలో యడం బాలాజీ పర్యటన

యద్దనపూడి: ఎన్నికల పర్యటనలో భాగంగా మూడో రోజు బుధవారం యద్దనపూడి మండలంలోని పలు గ్రామాల్లో పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పర్యటించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం, చింతగుంటపాలెం, సాయత్రం 5 గంటల నుంచి చిమటవారిపాలెం, పోలూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారయాత్రలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అవి పులి జాడలు కాదు


పరిశీలించిన జంతు అడుగులు

అద్దంకి: మండలంలోని కొత్తరెడ్డిపాలెం ప్రాతంలో పులి సంచారం ఉందని గ్రామస్తులు భయపడాల్సిన పనిలేదని ఫారెస్ట్ బీట్ అధికారి రమేశ్ అన్నారు. ఆయన గ్రామ వలంటీరు సమాచారం మేరకు మండళవారం గ్రామానికి వెళ్లి పులి అడుగులుగా చెప్తున్న అడుగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు చూపించిన అడుగులు పులివి కాదన్నారు. పెద్ద జాతి పిల్లివని చెప్పారు. పులి రావాలంటే అడవికి దగ్గర ప్రదేశం అయి ఉండాలని, లేదంటే గ్రామానికి దగ్గర గ్రామాల్లో కనపించి ఉండాలన్నారు. అడుగులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ బీట్ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అధికారులు


స్ట్రాంగ్ రూంలను పరిశీంచి మాట్లాడుతున్న అధికారులు

పర్చూరు (చినగంజాం): పర్చూరులో ఎన్నికల సామగ్రిని నిక్షిప్తం చేసే స్ట్రాంగ్ రూంలను అధికారులు పరిశీలించారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జీ రవీందర్, బాపట్ల డీఎస్పీ మురళీ కృష్ణ స్థానిక బీఏఆర్ జూనియర్ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూంలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. బాపట్ల పార్లమెంట్, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన సామగ్రిని నిక్షిప్తం చేస్తారని వారు తెలిపారు. వీరి వెంట పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, పర్చూరు సీఐ సీతారామయ్య, ఎస్‌ఐ రమేష్, యద్దనపూడి ఎస్‌ఐ జీవీ చౌదరి పాల్గొన్నారు.


నాగులపాడు రైతు భరోసా కేంద్రం (ఫైల్)



తిమ్మాయపాలెంలో ఈ-క్రాప్ జాబితా ప్రచురిస్తున్న సిబ్బంది (ఫైల్)

దండగ నుంచి పండగ వరకు..

- గ్రామాల్లోని ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు
- పెట్టుబడి సాయంతో రైతుకు భరోసా
- నియోజకవర్గంలోని మొత్తం రైతు భరోసా కేంద్రాలు 75

అద్దంకి: వ్యవసాయ దండగ కాదు పండగ.. అని రైతు సగర్వంగా చెప్పుకుంటున్నాడు. గత ఐదేళ్లలో రైతు భరోసా భవనాల నిర్మాణంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాధర కల్పన, పెట్టుబడి సాయం సత్వర నష్టపరిహారం అందించడంతో గ్రామ సీమల్లోని రైతు చిరుదరహాసం చేసే స్థితి నేడు నియోజకవర్గంలో నెలకొంది. రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణతో పాటు, పెట్టుబడి సాయం అందిస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్రం వైపు ఇతర రాష్ట్రాలు చూసే పరిస్థితి ఉంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పడం, పెట్టుబడి సాయం అందిస్తుండడంతో గ్రామాల్లో వ్యవసాయ విప్లవం మొదలైంది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నినాదంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వేసిన ఒక్క అడుగుతో వ్యవసాయ రంగం లాభాల బాటపట్టింది.

అందుబాటులో వ్యవసాయ సమాచారం..

నియోజకవర్గంలోని ప్రతి సచివాలయ పరిధిలో దాదాపు రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామ వ్యవసాయాధికారులు రైతులకు సేవలందిస్తున్నారు. అందులో ఇప్పటికే రాయితీపై విత్తనాలు, ఎరువులు అందించారు. వ్యవసాయ యాంత్రీకణలో భాగంగా కియోస్క్ మెషిన్‌ను ఏర్పాటు చేసి రైతే స్వయంగా అవసరమైన ఎరువులను కొనుగోలు చేసే విధంగా ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టి రైతుకు అండగా నిలుస్తున్నారు.

రైతుకు వెన్నుదన్నుగా ..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తోందని రైతులు చెబుతున్నారు. గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు రాయితీపై లభిస్తున్నాయని, గతంలో ఈ మాదిరిగా ఎవరూ చేయాలని చెప్తున్నారు. రైతు బీమా, పంట నష్టపరిహారం ఏ ఏటికాయేడు అందించడంతోపాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంత బహిరంగ మార్కెట్‌లోనూ దళారీలు సైతం ఇదే ధరకు కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. దాంతో రైతుకు వ్యవసాయం దండగ కాదు. పండగే అని రుజువైంది.

మాట నిలుపుకున్నారు..

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. చెప్పిన విధంగానే ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పీఎం కిసాన్, రైతు భరోసా ద్వారా అందించిన పెట్టుబడి సాయం ప్రతి యేటా రూ.13,500 అందించాడు. దాంతో మాకు పెట్టుబడికి సాయం అందినట్లయింది. రైతుకు ఇంత మాత్రం సాయం చేసిన దాఖలాలు గతంలో లేవు.

– ఎం శ్రీనివాసరావు, తిమ్మారెడ్డిపాలెం

గ్రామంలోనే ఎరువులు దొరికాయి..

గతంతో విత్తనాలు కావాలంటే విత్తన దుకాణాల వద్దకు పరుగులు తీసేవాళ్లం, ప్రభుత్వం నుంచి విత్తనాలు ఇస్తున్నారంటే మండల కేంద్రానికి వెళ్లి రెండు మూడు తిరిగితే కాని పర్మిట్ చేతికి వచ్చేది కాదు. దాన్ని తీసుకుని వెళితే విత్తనాలు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రైతు భరోసా కేంద్రంలో పేరు నమోదు చేసుకుని నగదు చెల్లిస్తే విత్తనాలు గ్రామంలోనే ఇస్తున్నారు.

– ఏ సుబ్బారావు, తిమ్మారెడ్డిపాలెం

నియోజకవర్గంలో రైతుభరోసా లబ్ధిదారులు..

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	9545	15.74 కోట్లు
జే పంగులూరు	8488	26.67 కోట్లు
బల్లికురవ	8891	28.84 కోట్లు
కొరిశపాడు	6687	32.52 కోట్లు
సంతమాగులూరు	10330	13.94 కోట్లు

పంటల బీమా లబ్ధిదారులు

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	412	1.46 కోట్లు
జే పంగులూరు	10329	5.61 కోట్లు
బల్లికురవ	1257	2.47 కోట్లు
కొరిశపాడు	748	55.85 లక్షలు
సంతమాగులూరు	15	28 లక్షలు

సున్నా వడ్డీ లబ్ధిదారులు..

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	252	66.67 లక్షలు
జే పంగులూరు	3071	62.05 కోట్లు
బల్లికురవ	2327	72.40 లక్షలు
కొరిశపాడు	2147	71.78 లక్షలు
సంతమాగులూరు	46	11.67 లక్షలు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


రాజీనామా పత్రాలు అందజేస్తున్న ఇసుక దరిశి వలంటీర్లు

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పిలుపుతో రూ.5 వేల గౌరవ వేతనంతో ఇంటింటికి సేవలు అందిస్తున్న తమపై అక్కసు వెళ్లకక్కి విధులకు ఉంచిన చంద్రబాబు దురాగతానికి నిరసనగా అద్దంకి మండలంలోని శంఖవప్పాడు గ్రామంలోని 17 మంది వలంటీర్లు మూకుమ్మడిగా మంగళవారం రాజీనామా చేసి ఎంపీడీవోకు రాజీనామ పత్రాలు సమర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్‌కు పానెం శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డిలను కలిసి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చినహనిమిరెడ్డికి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అవిశెన ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దరిశిలో 15 మంది

మార్టూరు: మండలంలోని ఇసుక దరిశి గ్రామానికి చెందిన 15 మంది గ్రామ వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గత ఐదేళ్లగా గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, మహిళలకు పెన్షన్లు పంపిణీ చేస్తూ సేవలందిస్తున్న తమపై చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి తమను విధులకు దూరం పెట్టినందుకు నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు వారు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వినుకొండ సుధాకర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో జే. నితిన్‌కు తమ రాజీనామా లేఖలను సమర్పించారు. గ్రామంలో 18 మంది వలంటీర్లు ఉండగా 15 మంది రాజీనామా చేశామని మిగిలిన ముగ్గురు స్థానికంగా లేనందున రాజీనామా చేయలేకపోయారని వారు తెలిపారు.

కొత్తపాలెం సచివాలయ పరిధిలో 11 మంది..

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం సచివాలయ పరిధిలో 11 మంది వలంటీర్‌లు తమ వ్యక్తిగత కారణాల వలన రాజీనామా సమర్పించినట్లు ఎంపీడీఓ యూబీ వరప్రసాద్ తెలిపారు. వలంటీర్‌లు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో తమ రాజీనామా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కొత్తపాలెం సచివాలయంలో మొత్తం 22 మంది వలంటీర్‌లుండగా వారిలో 11 మంది రాజీనామాలు ఇచ్చినట్లు తెలిపారు. కొత్తపాలెం పంచాయతీ గ్రామ సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డికి వలంటీర్‌లు రాజీనామా పత్రాలను అందజేశారు. తమ వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామాలను ఇస్తున్నట్లు వారు సర్పంచ్‌కు తెలిపారు.


శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతున్న రాజీనామా చేసిన వలంటీర్లు


చినగంజాం: ఎంపీడీవోకు రాజీనామా అందజేస్తున్న వలంటీర్


చినగంజాం: సర్పంచ్‌కు రాజీనామా అందజేస్తున్న వలంటీర్‌లు

అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు


పందిళ్లపల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు


నూతలపాడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వేటపాలెం: రాబోయే ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ హెచ్చరించారు. మండల పరిధిలోని రామన్నపేట, వేటపాలెం గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. రామన్నపేట తహశీల్దార్ కార్యాలయం మెయిన్ రోడ్డు మీదుగా రావూరిపేట, వేటపాలెం సెంటర్ మీదుగా వన్‌వే రోడ్డు మీదుగా ప్రవాన వీధుల్లో కవాతు నిర్వహించి ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ రాబోయే సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాపట్ల జిల్లాకు పారా మిలటరీ బలగాలను కేటాయించామని తెలిపారు. ఈబలగాలతో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఓటర్లలో ధైర్యం నిపండానికి కవాతు నిర్వహించామని చెప్పారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కులు వినియోగించుకోవచ్చని తెలిపారు. వీరి వెంట ఎస్సై జీ సురేష్, సిబ్బంది ఉన్నారు.

నూతలపాడులో పోలీసుల కవాతు..

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడు గ్రామంలో పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బీఎస్ఎఫ్ దళాలతో కలిసి పలు గ్రామాలలో కవాతు నిర్వహించినట్లు సీఐ సీతారామయ్య తెలిపారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజల్లో ముందుగా ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పట్టణంలో కవాతు నిర్వహించినట్లు పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి


రాజకీయ పార్టీల నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు విధిగా ఎన్నికల నియమావళిని పాటించాలని ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచే అభ్యర్థులు, రాజకీయపార్టీల నేతలపై వివిధ రకాల బృందాలు పర్యవేక్షణ చేస్తారన్నారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల గోడలపై పెయింటింగ్‌లు వేయకూడదన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు విధిగా పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు సహకారం అందించాలన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు మున్సిపల్ కమిషనర్ కె. చక్రవర్తి, చీరాల, వేటపాలెం మండలాల తహశీల్దార్లు నాసరయ్య, పి.కృష్ణకాంత్, డీటీలు సురేష్, రిసర్వే డీటీ అర్జున్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన, బీఎస్పీ పార్టీల నాయకులు ఉన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌కు పరామర్శ


గోపిరాజును పరామర్శిస్తున్న హనిమిరెడ్డి

బల్లికురవ: ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలతో ధైర్యంగా ఉండాలని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి కోరారు. పదిరోజులు క్రితం బల్లికురవ మండల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ కె.గోపిరాజు యాదవ్‌పై టీడీపీ అల్లరి మూకలు మారాణాయుధాలతో దాడి చేసిన విషయం విదితమే. ఈ ఘటనతో తలకు తీవ్ర గాయాలపాలైన గోపిరాజు ఒంగోలు జీజీహెచ్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారంతో భాగంగా రాత్రి 10 గంటల సమయంలో గోపిరాజు ఇంటికి వెళ్లి పరామర్శించి నేనున్నానని ధైర్యం చెప్పారు. కొంత కాలం విశ్రాంత్రి తీసుకుని వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. పరామర్శలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి స్థానిక నేతలు దేవినేని కృష్ణబాబు, కిరణ్‌కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తగు జాగ్రత్తలు అవసరం


ఆరోగ్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

బల్లికురవ: వారం రోజులుగా ఎండలతో వడగాల్పుల ఉధృతి పెరిగిందని ఎండ సమయంలో తగు జాగ్రత్తలతో అత్యవసరమైతేనే బయటకు రావాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు షేక్ రమీజ్ అహ్మద్, జీ.వంశీకృష్ణ సూచించారు. మంగళవారం కొనిదెన గ్రామంలో జరిగిన ఆరోగ్య సురక్ష క్యాంపులో 322 మందికి వివిధ రకాల పరీక్షలతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష 104 ద్వారా ఇంటింటా వైద్యసేవలు అందిస్తున్నామని అత్యవసరమైతే గుంటుపల్లి పీహెచ్‌సీకి వచ్చి తగు పరీక్షలతో వైద్యం చేయించుకోవాలని కోరారు. వడదెబ్బకు గురి కాకుండా చల్లని పానియాలు, పండ్లు, జ్యూస్‌లు తీసుకోవాలని కోరారు. వడదెబ్బకు గురైతే సబ్‌సెంటర్‌లలోనే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యం


మానవహారంగా ఏర్పడిన సిబ్బంది

వేటపాలెం: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ వైపీ రెడ్డి సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును ఏలా వేయాలో అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పాడ్డారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారి పి వెంకటరావు, సెర్ప టీమ్ మెంబరు ఏ గోపీ రెడ్డి, శ్రీనివాసర్, ఎస్ఎస్ మేనేజర్ కామేశ్వరి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నరసింహారెడ్డి

అద్దంకి రూరల్: రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొంది అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి అద్దంకి పట్టణంలోని మూడో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సోదరుడు హనిమిరెడ్డి గెలిపించుకుని అద్దంకి అభివృద్ధి పరుచుకోవాలన్నారు. మరలా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అవ్వాతాతాలకు మరల ఇంటికి వచ్చి వలంటీర్లు పింఛన్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ అనంతలక్ష్మీ, వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ


నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

చినగంజాం: రంజాన్ పండుగను పురస్కరించుకొని దాత సయ్యద్ కాలేషావలి చినగంజాంలోని 100 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ.1300 విలువైన వస్తువులను 100 కుటుంబాలకు రూ 1.30 లక్షలు వెచ్చించి అందజేశారు. చినగంజాంలోని మసీదు పేట, ఇస్లాంపేట, బిలాల్‌నగర్‌లలో వాటిని పేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన ముస్లింలు రంజాన్ పండుగ జరుపుకునేందుకు అవసరమైన నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో షేక్ గపూర్ సాహెబ్, గుల్జార్ బేగం, హసీనా బేగం, అమీరా బేగం పాల్గొన్నారు.

18 నుంచి నామినేషన్ల స్వీకరణ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఓ రవీందర్, డీఎస్పీ మురళీకృష్ణ

పర్చూరు(చినగంజాం): ఈనెల 13 నుంచి 25వ తేదీ వరకు సార్వత్రిక ఎన్నికల నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినాలలో తప్ప ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 26న నామినేషన్‌ల పరిశీలన జరుగుతుందన్నారు. ఒక్కొక్కరు నాలుగు సెట్ల వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈనెల 29న నామినేషన్‌ల ఉప సంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేస్తామన్నారు. మే 13వ తేదీన పోలింగ్ జరగనున్నట్లు ఆయన వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కింద ఇప్పటి వరకు నియోజకవర్గంలో 101 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మార్టూరులో 20, పర్చూరులో 29, కారంచేడులో 2, ఇంకొల్లులో 33, యద్దనపూడిలో 16, చినగంజాంలో ఒక కేసు నమోదైనట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు అనుమతి లేకుండా తరలిస్తున్న నగదు రూ.8,27,540 సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నగదు తరలింపుకు సంబంధించి మార్టూరులో మూడు కేసులు, చినగంజాంలో ఒక కేసు నమోదయినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అన్ని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వివిధ పార్టీల నాయకులను కోరారు. 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, సీఐ సీతారామయ్య, పర్చూరు ఎస్‌ఐ రమేష్. యద్దనపూడి ఎస్‌ఐ జీవీ చౌదరి పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రారంభం

చినగంజాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ నంబర్ 275లో మోడల్ పోలింగ్ స్టేషన్‌గా గుర్తించి పర్చూరు రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ మంగళవారం ప్రారంభించారు. పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు కూర్చోవాల్సిన తీరు, ఓటు వేసే విధానం, ఇతర సౌకర్యాలు తదితర అంశాలను మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన యువతతో ఓటింగ్ వేసే విషయమై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మండలంలో యడం బాలాజీ పర్యటన

యద్దనపూడి: ఎన్నికల పర్యటనలో భాగంగా మూడో రోజు బుధవారం యద్దనపూడి మండలంలోని పలు గ్రామాల్లో పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పర్యటించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం, చింతగుంటపాలెం, సాయత్రం 5 గంటల నుంచి చిమటవారిపాలెం, పోలూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారయాత్రలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అవి పులి జాడలు కాదు


పరిశీలించిన జంతు అడుగులు

అద్దంకి: మండలంలోని కొత్తరెడ్డిపాలెం ప్రాంతంలో పులి సంచారం ఉందని గ్రామస్తులు భయపడాల్సిన పనిలేదని ఫారెస్ట్ బీట్ అధికారి రమేశ్ అన్నారు. ఆయన గ్రామ వలంటీరు సమాచారం మేరకు మండళవారం గ్రామానికి వెళ్లి పులి అడుగులుగా చెప్తున్న అడుగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు చూపించిన అడుగులు పులివి కాదన్నారు. పెద్ద జాతి పిల్లివని చెప్పారు. పులి రావాలంటే అడవికి దగ్గర ప్రదేశం అయి ఉండాలని, లేదంటే గ్రామానికి దగ్గర గ్రామాల్లో కనపించి ఉండాలన్నారు. అడుగులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ బీట్ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అధికారులు


స్ట్రాంగ్ రూంలను పరిశీంచి మాట్లాడుతున్న అధికారులు

పర్చూరు (చినగంజాం): పర్చూరులో ఎన్నికల సామగ్రిని నిక్షిప్తం చేసే స్ట్రాంగ్ రూంలను అధికారులు పరిశీలించారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జీ రవీందర్, బాపట్ల డీఎస్పీ మురళీ కృష్ణ స్థానిక బీఏఆర్ జూనియర్ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూంలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. బాపట్ల పార్లమెంట్, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన సామగ్రిని నిక్షిప్తం చేస్తారని వారు తెలిపారు. వీరి వెంట పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, పర్చూరు సీఐ సీతారామయ్య, ఎస్ఐ రమేష్, యద్దనపూడి ఎస్ఐ జీవీ చౌదరి పాల్గొన్నారు.


నాగులపాడు రైతు భరోసా కేంద్రం (ఫైల్)


తిమ్మాయపాలెంలో ఈ-క్రాప్ జాబితా ప్రచురిస్తున్న సిబ్బంది (ఫైల్)

దండగ నుంచి పండగ వరకు..

- గ్రామాల్లోని ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు
- పెట్టుబడి సాయంతో రైతుకు భరోసా
- నియోజకవర్గంలోని మొత్తం రైతు భరోసా కేంద్రాలు 75

అద్దంకి: వ్యవసాయ దండగ కాదు పండగ.. అని రైతు సగర్వంగా చెప్పుకుంటున్నాడు. గత ఐదేళ్లలో రైతు భరోసా భవనాల నిర్మాణంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాధర కల్పన, పెట్టుబడి సాయం సత్వర నష్టపరిహారం అందించడంతో గ్రామ సీమల్లోని రైతు చిరుదరహాసం చేసే స్థితి నేడు నియోజకవర్గంలో నెలకొంది. రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణతో పాటు, పెట్టుబడి సాయం అందిస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్రం వైపు ఇతర రాస్ట్రాలు చూసే పరిస్థితి ఉంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పడం, పెట్టుబడి సాయం అందిస్తుండడంతో గ్రామాల్లో వ్యవసాయ విప్లవం మొదలైంది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నినాదంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వేసిన ఒక్క అడుగుతో వ్యవసాయ రంగం లాభాల బాటపట్టింది.

అందుబాటులో వ్యవసాయ సమాచారం..

నియోజకవర్గంలోని ప్రతి సచివాలయ పరిధిలో దాదాపు రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామ వ్యవసాయాధికారులు రైతులకు సేవలందిస్తున్నారు. అందులో ఇప్పటికే రాయితీపై విత్తనాలు, ఎరువులు అందించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా కియోస్క్ మెషిన్‌ను ఏర్పాటు చేసి రైతే స్వయంగా అవసరమైన ఎరువులను కొనుగోలు చేసే విధంగా ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టి రైతుకు అండగా నిలుస్తున్నారు.

రైతుకు వెన్నుదన్నుగా ..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తోందని రైతులు చెబుతున్నారు. గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు రాయితీపై లభిస్తున్నాయని, గతంలో ఈ మాదిరిగా ఎవరూ చేయాలని చెప్తున్నారు. రైతు బీమా, పంట నష్టపరిహారం ఏ ఏటికాయేడు అందించడంతోపాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంత బహిరంగ మార్కెట్‌లోనూ దళారీలు సైతం ఇదే ధరకు కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. దాంతో రైతుకు వ్యవసాయం దండగ కాదు. పండగే అని రుజువైంది.

మాట నిలుపుకున్నారు..

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. చెప్పిన విధంగానే ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పీఎం కిసాన్, రైతు భరోసా ద్వారా అందించిన పెట్టుబడి సాయం ప్రతి యేటా రూ.13,500 అందించాడు. దాంతో మాకు పెట్టుబడికి సాయం అందినట్లయింది. రైతుకు ఇంత మాత్రం సాయం చేసిన దాఖలాలు గతంలో లేవు.

– ఎం శ్రీనివాసరావు, తిమ్మారెడ్డిపాలెం

గ్రామంలోనే ఎరువులు దొరికాయి..

గతంతో విత్తనాలు కావాలంటే విత్తన దుకాణాల వద్దకు పరుగులు తీసేవాళ్లం, ప్రభుత్వం నుంచి విత్తనాలు ఇస్తున్నారంటే మండల కేంద్రానికి వెళ్లి రెండు మూడు తిరిగితే కాని పర్మిట్ చేతికి వచ్చేది కాదు. దాన్ని తీసుకుని వెళితే విత్తనాలు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రైతు భరోసా కేంద్రంలో పేరు నమోదు చేసుకుని నగదు చెల్లిస్తే విత్తనాలు గ్రామంలోనే ఇస్తున్నారు.

– ఏ సుబ్బారావు, తిమ్మారెడ్డిపాలెం

నియోజకవర్గంలో రైతుభరోసా లబ్ధిదారులు..

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	9545	15.74 కోట్లు
జే పంగులూరు	8488	26.67 కోట్లు
బల్లికురవ	8891	28.84 కోట్లు
కొరిశపాడు	6687	32.52 కోట్లు
సంతమాగులూరు	10330	13.94 కోట్లు

పంటల బీమా లబ్ధిదారులు

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	412	1.46 కోట్లు
జే పంగులూరు	10329	5.61 కోట్లు
బల్లికురవ	1257	2.47 కోట్లు
కొరిశపాడు	748	55.85 లక్షలు
సంతమాగులూరు	15	28 లక్షలు

సున్నా వడ్డీ లబ్ధిదారులు..

మండలం	లబ్ధిదారులు	జమయిన నగదు
అద్దంకి	252	66.67 లక్షలు
జే పంగులూరు	3071	62.05 కోట్లు
బల్లికురవ	2327	72.40 లక్షలు
కొరిశపాడు	2147	71.78 లక్షలు
సంతమాగులూరు	46	11.67 లక్షలు

అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు


పందిళ్లపల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు


నూతలపాడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వేటపాలెం: రాబోయే ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ హెచ్చరించారు. మండల పరిధిలోని రామన్నపేట, వేటపాలెం గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. రామన్నపేట తహశీల్దార్ కార్యాలయం మెయిన్ రోడ్డు మీదుగా రావూరిపేట, వేటపాలెం సెంటర్ మీదుగా వన్‌వే రోడ్డు మీదుగా ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించి ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ రాబోయే సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాపట్ల జిల్లాకు పారా మిలటరీ బలగాలను కేటాయించామని తెలిపారు. ఈబలగాలతో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఓటర్లలో ధైర్యం నిపండానికి కవాతు నిర్వహించామని చెప్పారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కులు వినియోగించుకోవచ్చని తెలిపారు. వీరి వెంట ఎస్సై జీ సురేష్, సిబ్బంది ఉన్నారు.

నూతలపాడులో పోలీసుల కవాతు..

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడు గ్రామంలో పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బీఎస్ఎఫ్ దళాలతో కలిసి పలు గ్రామాలలో కవాతు నిర్వహించినట్లు సీఐ సీతారామయ్య తెలిపారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజల్లో ముందుగా ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పట్టణంలో కవాతు నిర్వహించినట్లు పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి


రాజకీయ పార్టీల నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు విధిగా ఎన్నికల నియమావళిని పాటించాలని ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచే అభ్యర్థులు, రాజకీయపార్టీల నేతలపై వివిధ రకాల బృందాలు పర్యవేక్షణ చేస్తారన్నారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల గోడలపై పెయింటింగ్‌లు వేయకూడదన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు విధిగా పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు సహకారం అందించాలన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు మున్సిపల్ కమిషనర్ కె. చక్రవర్తి, చీరాల, వేటపాలెం మండలాల తహశీల్దార్లు నాసరయ్య, పి.కృష్ణకాంత్, డీటీలు సురేష్, రీసర్వే డీటీ అర్జున్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన, బీఎస్పీ పార్టీల నాయకులు ఉన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


రాజీనామా పత్రాలు అందజేస్తున్న ఇసుక దరిశి వలంటీర్లు

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పిలుపుతో రూ.5 వేల గౌరవ వేతనంతో ఇంటింటికి సేవలు అందిస్తున్న తమపై అక్కసు వెళ్లకక్కి విధులకు ఉంచిన చంద్రబాబు దురాగతానికి నిరసనగా అద్దంకి మండలంలోని శంఖవప్పాడు గ్రామంలోని 17 మంది వలంటీర్లు మూకుమ్మడిగా మంగళవారం రాజీనామా చేసి ఎంపీడీవోకు రాజీనామ పత్రాలు సమర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్‌కు పానెం శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డిలను కలిసి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చినహనిమిరెడ్డికి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అవిశెన ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దరిశిలో 15 మంది

మార్టూరు: మండలంలోని ఇసుక దరిశి గ్రామానికి చెందిన 15 మంది గ్రామ వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గత ఐదేళ్లగా గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, మహిళలకు పెన్షన్లు పంపిణీ చేస్తూ సేవలందిస్తున్న తమపై చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి తమను విధులకు దూరం పెట్టినందుకు నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు వారు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వినుకొండ సుధాకర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో జీ. నితిన్‌కు తమ రాజీనామా లేఖలను సమర్పించారు. గ్రామంలో 18 మంది వలంటీర్లు ఉండగా 15 మంది రాజీనామా చేశామని మిగిలిన ముగ్గురు స్థానికంగా లేనందున రాజీనామా చేయలేకపోయారని వారు తెలిపారు.

కొత్తపాలెం సచివాలయ పరిధిలో 11 మంది..

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం సచివాలయ పరిధిలో 11 మంది వలంటీర్‌లు తమ వ్యక్తిగత కారణాల వలన రాజీనామా సమర్పించినట్లు ఎంపీడీఓ యూబీ వరప్రసాద్ తెలిపారు. వలంటీర్‌లు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో తమ రాజీనామా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కొత్తపాలెం సచివాలయంలో మొత్తం 22 మంది వలంటీర్‌లుండగా వారిలో 11 మంది రాజీనామాలు ఇచ్చినట్లు తెలిపారు. కొత్తపాలెం పంచాయతీ గ్రామ సర్పంచ్ ఆసోది బ్రహ్మనందరెడ్డికి వలంటీర్‌లు రాజీనామా పత్రాలను అందజేశారు. తమ వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామాలను ఇస్తున్నట్లు వారు సర్పంచ్‌కు తెలిపారు.


శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతున్న రాజీనామా చేసిన వలంటీర్లు


చినగంజాం: ఎంపీడీవోకు రాజీనామా అందజేస్తున్న వలంటీర్


చినగంజాం: సర్పంచ్‌కు రాజీనామా అందజేస్తున్న వలంటీర్‌లు

సోషల్ మీడియా కన్వీనర్‌కు పరామర్శ


గోపిరాజును పరామర్శిస్తున్న హనిమిరెడ్డి

బల్లికురవ: ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలతో ధైర్యంగా ఉండాలని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి కోరారు. పదిరోజులు క్రితం బల్లికురవ మండల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ కె.గోపిరాజు యాదవ్‌పై టీడీపీ అల్లరి మూకలు మారాణాయుధాలతో దాడి చేసిన విషయం విదితమే. ఈ ఘటనతో తలకు తీవ్ర గాయాలపాలైన గోపిరాజు ఒంగోలు జీజీహెచ్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారంతో భాగంగా రాత్రి 10 గంటల సమయంలో గోపిరాజు ఇంటికి వెళ్లి పరామర్శించి నేనున్నానని ధైర్యం చెప్పారు. కొంత కాలం విశ్రాంత్రి తీసుకుని వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. పరామర్శలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి స్థానిక నేతలు దేవినేని కృష్ణబాబు, కిరణ్‌కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తగు జాగ్రత్తలు అవసరం


ఆరోగ్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

బల్లికురవ: వారం రోజులుగా ఎండలతో వడగాల్పుల ఉధృతి పెరిగిందని ఎండ సమయంలో తగు జాగ్రత్తలతో అత్యవసరమైతేనే బయటకు రావాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు షేక్ రమీజ్ అహ్మద్, జి.వంశీకృష్ణ సూచించారు. మంగళవారం కొనిదెన గ్రామంలో జరిగిన ఆరోగ్య సురక్ష క్యాంపులో 322 మందికి వివిధ రకాల పరీక్షలతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష 104 ద్వారా ఇంటింటా వైద్యసేవలు అందిస్తున్నామని అత్యవసరమైతే గుంటుపల్లి పీహెచ్‌సీకి వచ్చి తగు పరీక్షలతో వైద్యం చేయించుకోవాలని కోరారు. వడదెబ్బకు గురి కాకుండా చల్లని పానియాలు, పండ్లు, జ్యూస్‌లు తీసుకోవాలని కోరారు. వడదెబ్బకు గురైతే సబ్‌సెంటర్‌లలోనే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యం


మానవహారంగా ఏర్పడిన సిబ్బంది

వేటపాలెం: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ వైపీ రెడ్డి సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఓట్లు హక్కుపై అవగాహన సదస్సు ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును ఏలా వేయాలో అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పాడ్డారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారి పి వెంకటరావు, సెర్ప టీమ్ మెంబరు ఏ గోపీ రెడ్డి, శ్రీనివాసర్, ఎస్ఎన్ మేనేజర్ కామేశ్వరి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నరసింహారెడ్డి

అద్దంకి రూరల్: రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి అద్దంకి పట్టణంలోని మూడో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సోదరుడు హనిమిరెడ్డి గెలిపించుకుని అద్దంకి అభివృద్ధి పరుచుకోవాలన్నారు. మరలా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అవ్వాతాతాలకు మరల ఇంటికి వచ్చి వలంటీర్లు పింఛన్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ అనంతలక్ష్మీ, వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ


నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

చినగంజాం: రంజాన్ పండుగను పురస్కరించుకొని దాత సయ్యద్ కాలేషావలి చినగంజాంలోని 100 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ.1300 విలువైన వస్తువులను 100 కుటుంబాలకు రూ 1.30 లక్షలు వెచ్చించి అందజేశారు. చినగంజాంలోని మసీదు పేట, ఇస్లాంపేట, బిలాల్‌నగర్‌లలో వాటిని పేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన ముస్లింలు రంజాన్ పండుగ జరుపుకునేందుకు అవసరమైన నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో షేక్ గఫూర్ సాహెబ్, గుల్జార్ బేగం, హసీనా బేగం, అమీరా బేగం పాల్గొన్నారు.

18 నుంచి నామినేషన్ల స్వీకరణ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఓ రవీందర్, డీఎస్పీ మురళీకృష్ణ

పర్చూరు(చినగంజాం): ఈనెల 13 నుంచి 25వ తేదీ వరకు సార్వత్రిక ఎన్నికల నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినాలలో తప్ప ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 26న నామినేషన్‌ల పరిశీలన జరుగుతుందన్నారు. ఒక్కొక్కరు నాలుగు సెట్ల వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈనెల 29న నామినేషన్‌ల ఉప సంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేస్తామన్నారు. మే 13వ తేదీన పోలింగ్ జరగనున్నట్లు ఆయన వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కింద ఇప్పటి వరకు నియోజకవర్గంలో 101 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మార్టూరులో 20, పర్చూరులో 29, కారంచేడులో 2, ఇంకొల్లులో 33, యద్దనపూడిలో 16, చినగంజాంలో ఒక కేసు నమోదైనట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు అనుమతి లేకుండా తరలిస్తున్న నగదు రూ.8,27,540 సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నగదు తరలింపుకు సంబంధించి మార్టూరులో మూడు కేసులు, చినగంజాంలో ఒక కేసు నమోదయినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అన్ని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వివిధ పార్టీల నాయకులను కోరారు. 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, సీఐ సీతారామయ్య, పర్చూరు ఎస్ఐ రమేష్. యద్దనపూడి ఎస్ఐ జీవీ చౌదరి పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రారంభం

చినగంజాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ నంబర్ 275లో మోడల్ పోలింగ్ స్టేషన్‌గా గుర్తించి పర్చూరు రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ మంగళవారం ప్రారంభించారు. పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు కూర్చోవాల్సిన తీరు, ఓటు వేసే విధానం, ఇతర సౌకర్యాలు తదితర అంశాలను మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన యువతతో ఓటింగ్ వేసే విషయమై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.